అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

సంపుటి - 2 సంచిక -130 శుక్రవారం 1 ఆగస్టు 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

## సత్యమేవ జయతే

అంటూ బీఆర్ఎస్ ట్వీట్



పార్టీ మారిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వ్యాఖ్యలు.. ముఖ్య నేతలతో కేసీఆర్ సమావేశం

ఎర్రవెల్లిలోని తన నివాసంలో సమావేశమైన ముఖ్యమంత్రి

మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు

సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్

2లో.

# స్పీకర్ కు డెడ్ లైన్



తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు

ఈ వ్యవహారంలో స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలన్న సుప్రీంకోర్టు

ఈ మేరకు సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ



హైదరాబాద్,జూలై31(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీనిపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సీజే బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఈ వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. న్యాయస్థానమే అనర్హత వేటు వేయాలన్న విజ్ఞప్తిని తోసిపుచ్చింది. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సక్సెస్.. పేషెంట్ డెడ్' అన్న సూత్రం వర్తించకూడదని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. మిగతాది 2లో...

## నిందితులు ఏడుగురూ నిర్దోషులే



మాలేగావ్ పేలుళ్ల కేసులో సంచలన తీర్పు..

ఆరోపణలు ఎదుర్కొన్న వారిలో మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్

17 ఏళ్ల తర్వాత తీర్పు వెలువరించిన ఎన్ఐఏ కోర్టు

జులై 31 (జర్నలిస్టు జర్నీ న్యూస్) దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 నాటి మాలేగావ్ పేలుళ్ల కేసులో నిందితులు అందరూ నిర్దోషులేనని ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. ఈ కేసులో మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్, లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్ సహా మొత్తం ఏడుగురు అభియోగాలు ఎదుర్కొన్నారు. మిగతాది 2లో...

## తెలంగాణ ప్రయోజనాలకు టీడీపీ ఎప్పుడూ అడ్డుపడదు

సింగపూర్ పర్యటన గ్రాండ్ సక్సెస్ : మంత్రి నారా లోకేశ్



సింగపూర్ పర్యటన నుంచి తిరిగొచ్చిన ఏపీ మంత్రి నారా లోకేశ్

రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని వెల్లడి

కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు ఉన్నాయా?...

అయినా మేం అడ్డుపడలేదే!: మంత్రి నారా లోకేశ్

కాళేశ్వరం అనుమతి గురించి ప్రశ్నించిన లోకేశ్

తాము మిగులు జలాలనే ఉపయోగించుకుంటామని స్పష్టీకరణ

తెలంగాణ ప్రయోజనాలకు టీడీపీ ఎప్పుడూ అడ్డుపడదని ఉద్ఘాటన

ఆ పెట్టెల లెక్క జగన్ కే బాగా తెలుసు!... లిక్కర్ స్కాంపై నారా లోకేశ్

హైదరాబాదులో నగదు పట్టుబడడంపై స్పందన

ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలి

అమరావతి, జూలై31(జర్నలిస్ట్ వార్త): సింగపూర్ పర్యటన అనంతరం రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆంధ్రప్రదేశ్ ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి నారా లోకేశ్ గురువారం నాడు రాష్ట్ర సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూ తమ సింగపూర్ పర్యటన అత్యంత విజయవంతమైందని ప్రకటించారు. మొత్తం రూ.45 వేల కోట్ల విలువైన పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే ఈ ప్రత్యేక పర్యటన జరిగిందని లోకేశ్ వివరించారు. ఈ పర్యటనలో తమ విధానం గురించి మాట్లాడుతూ, "మేము ఎంవోయూలు కుదుర్చుకోవడం లేదు. ఒప్పందాల్ని నేరుగా అమలు చేసే దశకు తీసుకొస్తున్నాం" అని స్పష్టం చేశారు. పెట్టుబడుల కోసం ఆర్సెలర్ మిట్టల్ కంపెనీని జూమ్‌కాల్ ద్వారా స్వయంగా ఆహ్వానించామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్, డేటా సెంటర్లను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. "2019 నుంచి 2024 మధ్య జగన్ పాలనలో ఏపీ బ్రాండ్ పూర్తిగా దెబ్బతిన్న పరిస్థితి ఉంది. అమరావతిని కలిసి అభివృద్ధి చేద్దామని సింగపూర్ ప్రభుత్వమే ముందుకు వచ్చింది. కానీ, అప్పటి ప్రభుత్వం సింగపూర్‌తో ఉన్న ఒప్పందాల్ని నిర్లక్ష్యంగా రద్దు చేసింది. పారదర్శకతకు పేరుగాంచిన దేశమైన సింగపూర్‌పై అవినీతి ఆరోపణలు మోపారు. మిగతాది 2లో...

# ప్రభుత్వం చేతికి కాళేశ్వరం రిపోర్టు

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

15 నెలల పాటు విచారించిన కమిషన్

కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరలు విచారణ

115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్



హైదరాబాద్,జూలై31(జర్నలిస్ట్ వార్త): కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం,మిగతాది 2లో...




కబ్జా అయిన భూములను.. స్వాధీనం చేసుకుంటాం



ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

2లో.

# 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు సిద్ధంకండి



సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన కేటీఆర్

తన తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందన్న కేటీఆర్

పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదన్న కేటీఆర్

జూలై31(జర్నలిస్ట్ వార్త): పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ తీర్పును బీఆర్ఎస్ పార్టీ స్వాగతిస్తుందని ఆయన అన్నారు. పది నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలకు మూడు నెలల సమయం ఉందని, పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు ప్రజాస్వామ్యాన్ని కాపాడిందని ఆయన పేర్కొన్నారు. సీజేఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

కొంతమంది ప్రజాప్రతినిధులు అడ్డదారులు తొక్కినంత మాత్రాన భారతదేశ ప్రజాస్వామిక వ్యవస్థ నాశనం కాదని సుప్రీంకోర్టు తీర్పు నిరూపించిందని కేటీఆర్ అన్నారు. గత ఎన్నికల సందర్భంగా పార్టీ మారితే ఆటోమేటిక్‌గా అనర్హత వర్తించాలని చెప్పిన రాహుల్ గాంధీ, మిగతాది 2లో...

## సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పనక్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

2లో.



# స్పీకర్ కు డెడ్ లైన్

(మొదటి పేజీ తరువాయి)

కాగా, తెలంగాణలో 10 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ తరపున గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని స్పీకర్‌ని బీఆర్ఎస్ కోరింది. స్పీకర్ ఏ నిర్ణయమూ తీసుకోకుండా ఉండటంతో ఈ విషయంపై బీఆర్ఎస్ పార్టీ హైకోర్టుకు వెళ్లింది. హైకోర్టు.. స్పీకర్‌ను 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని చెప్పగా.. స్పీకర్.. తనను ఆదేశించే అధికారం హైకోర్టుకు లేదు అన్నారు. దాంతో విషయం సుప్రీంకోర్టుకు చేరింది. ఇప్పుడు సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. తాము స్వయంగా వేటు వెయ్యలేమన్న సుప్రీంకోర్టు.. దీనిపై మూడు నెలల్లో స్పీకరే నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

**సుప్రీం తీర్పుపై నిపుణులతో చర్చించి నిర్ణయం**
**స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ స్పష్టీకరణ**

ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంజ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్‌లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది.

# నిందితులు ఏడుగురూ నిర్దోషులే

(మొదటి పేజీ తరువాయి)

సుదీర్ఘంగా జరిగిన విచారణ తర్వాత వారంతా నిర్దోషులేనని ముంబై ప్రత్యేక కోర్టు తేల్చింది. తీర్పు సందర్భంగా కోర్టు ప్రాసిక్యూషన్ వాదనలలో లోపాలను ఎత్తిచూపింది. బాంబును స్కూటర్ కు అమర్చి పేలుడు జరిపారని ప్రాసిక్యూషన్ నిర్ధారించలేకపోయిందని, తగిన ఆధారాలు చూపలేకపోయిందని పేర్కొంది.

**మాలేగావ్ పేలుళ్ల..:** మహారాష్ట్రలోని మాలేగావ్‌లో 2008 సెప్టెంబరు 29న భారీ పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి ఆరుగురు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. సుమారు వందమందికి పైగా గాయపడ్డారు. ఈ కేసును తొలుత యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) దర్యాప్తు చేపట్టగా.. కేసు తీవ్రత దృష్ట్యా తర్వాత ప్రభుత్వం దీనిని నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) కు అప్పగించింది. ఈ పేలుళ్లకు సంబంధించి అప్పటి ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ పైనా ఆరోపణలు వచ్చాయి. ప్రజ్ఞా ఠాకూర్ కు చెందిన మోటార్ సైకిల్ కు బాంబు అమర్చారని దర్యాప్తులో తేలిందని అధికారులు చెప్పారు. దీంతో ఈ కేసులో ప్రజ్ఞా ఠాకూర్ ను నిందితురాలిగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటివరకు 220 మంది సాక్షులను విచారించగా.. వారిలో 15 మంది అంతకుముందు తాము ఇచ్చిన వాంగ్మూలానికి విరుద్ధంగా మాట్లాడారు.ం

# సత్యమేవ జయతే అంటూ బీఆర్ఎస్ ట్వీట్

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.పార్టీ మారిన ఎమ్మెల్యేలపై స్పీకర్ మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీఆర్ఎస్ 'ఎక్స్' వేదికగా స్పందించింది. సత్యమేవ జయతే అంటూ ట్వీట్ చేసింది. తెలంగాణలో ఉప ఎన్నికలు అనివార్యం కానున్నాయని పేర్కొంది.

## 10 నియోజకవర్గాల్లో ఉప ఎన్నికకు సిద్ధంకండి

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తారని ఆశిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ తాను చెప్పే మాటలకి, నీతినియమాలకు కట్టుబడి ఉండాలని సూచించారు.

దమ్ముంటే, నిజాయతీ ఉంటే అనర్హత వేటు విషయంలో 'పాంచ్ న్యాయ్' పేరుతో చెప్పిన నీతులను ఆచరణలో చూపించాలని రాహుల్ గాంధీకి సవాల్ విసిరారు. రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పీకర్ అధికారాలను అడ్డం పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని ఇకపై అవహేళన చేయబోరని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారిన పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో మరింత విచారణ అవసరం లేదని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారిక కార్యక్రమాల్లో ప్రతిరోజు పాల్గొంటున్న ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వెంటనే అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున సుప్రీంకోర్టులో వాదించిన న్యాయ బృందానికి కేటీఆర్ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికైన పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలకు లొంగి పార్టీ మారినా, కష్టకాలంలో పార్టీ వెంట నిలిచిన లక్షలాది మంది కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతిమంగా సత్యం, ధర్మం గెలిచాయని ఆయన పేర్కొన్నారు.

# కబ్జా అయిన ఇరిగేషన్ భూములను.. స్వాధీనం చేసుకుంటాం

ఆక్రమణలకు గురైన నీటిపారుదల శాఖ భూములన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన స్వాధీనం చేసుకుంటామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. నీటిపారుదల శాఖ భూముల పరిరక్షణపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని గండిపేట, రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని హిమాయత్‌సాగర్, కిస్మత్‌పుర, వాలంతరి, తెలంగాణ ఇంజనీరింగ్ రిసెర్చ్ ల్యాబొరేటరీ(టీజీఈఆర్ఎల్)లకు చెందిన 426.3 ఎకరాల స్థలాలు ఉండగా.. 131.31 ఎకరాలు కబ్జాకు గురైనట్లు గుర్తించామన్నారు. ఐటీఐఆర్ ఆధీనంలోని 81.26 ఎకరాల స్థలంపై కోర్టులో కేసు పెండింగ్‌లో ఉండగా, మిగిలిన 50.13 ఎకరాలు కబ్జాకు గురైనట్టు వెల్లడించారు. ఈ భూములపై జిల్లా కోర్టులో 20 కేసులు, హైకోర్టులో మరో 2 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గాను నీటిపారుదల శాఖ, హైడ్రా, రెవెన్యూ శాఖలు ఆర్అండ్ఆర్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించామని చెప్పారు.

# ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం


## జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు

హైదరాబాద్**జూలై31(జర్నలిస్ట్ వార్త):**హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ -అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.

# ప్రభుత్వం చేతికి కాళేశ్వరం రిపోర్టు

(మొదటి పేజీ తరువాయి)

సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేప్టీ అథారిటీ-(ఎన్డీఎస్ఏ)తో



అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

# సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం

## సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు రూపకల్పనక్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి

వనపర్తి,**జూలై31(జర్నలిస్ట్ వార్త):**సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం 2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంక్లేవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగం సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటం ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు.దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ




క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అంద జేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ- బాధ్యతలు మరింత విస్తరించ బోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ- చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రయోజనాలకు టీడీపీ ఎప్పుడూ అడ్డుపడదు

(మొదటి పేజీ తరువాయి)

అమర్‌రాజా, లులు వంటి కంపెనీలను రాష్ట్రం నుంచి వెళ్ళగొట్టారు" అని లోకేశ్ గత ప్రభుత్వ తీరును ఎండగట్టారు.

"అయినా ఏపీకి అదృష్టంగా చంద్రబాబు గారు ఉన్నారు. కర్ణాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై ఎలాగో... ఏపీలో ఐటీ రంగ అభివృద్ధికి విశాఖపట్నంను కేంద్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకున్నాం" అని ఆయన పునరుద్ఘాటించారు.

టీసీఎస్‌కు భూ కేటాయింపులపై విలేకరులు అడిగిన ప్రశ్నకు లోకేశ్ స్పందిస్తూ, "టీసీఎస్‌కు ఎకరానికి కేవలం రూ.99 పైసలకే భూమిని కేటాయించాం. ఏ రాష్ట్రం చేయనంతగా మేము ఈ నిర్ణయం తీసుకున్నాం. వైసీపీ నేతలు దీనిపై కోర్టుకెళ్లారు. ఇదే ధరకు మా సొంత కంపెనీ అయిన హెరిటేజ్‌కైనా ఇవ్వలేదు. ఉద్యోగాలు వస్తాయని భావించి టీసీఎస్‌కు ఇచ్చాం. ఇందులో తప్పేం ఉంది?" అని ప్రశ్నించారు.

"వైసీపీ తీసుకొచ్చిన పెట్టుబడులకంటే మేము 14 నెలల్లోనే ఎక్కువ పెట్టుబడులు రప్పించాం. ఇది మా పాలనకి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు రాకుండా వైసీపీ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. "ఏపీలో పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో మురళీకృష్ణ అనే వ్యక్తి సింగపూర్ అధికారులకు ఈమెయిల్ పంపారు. 'రేపో మాపో ప్రభుత్వం మారిపోతుంది' అని అందులో పేర్కొన్నారు. అతడికి వైసీపీ నేతలతో సంబంధాలున్నాయని సమాచారం ఉంది" అని లోకేశ్ పేర్కొన్నారు.

"ఇక తమిళనాడులో పెట్టుబడుల కోసం డీఎంకే, ఏఐడీఎంకే కలిసి పనిచేస్తే, ఏపీలో మాత్రం వైసీపీ నేతలు కంపెనీలకు లేఖలు రాస్తున్నారు. ఇలా లేఖలు రాస్తే పెట్టుబడిదారులు ఎలా ముందుకు వస్తారు? చివరికి నష్టపోయేది తెలుగువారే కదా" అని మంత్రి లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నాయకుల ఆరోపణలను ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా ఖండించారు. సింగపూర్ నుంచి తిరిగొచ్చిన ఆయన ఆ పర్యటన వివరాలను ఇవాళ మీడియా సమావేశం ఏర్పాటు చేసి వెల్లడించారు. ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై స్పందించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు తాము ఎప్పుడూ అడ్డుపడలేదని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్ళే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. మిగులు జలాలను రాయలసీమకు తరలిస్తే తెలంగాణకు ఇబ్బంది ఎందుకని నిలదీశారు. నీళ్లు లేనప్పుడు ఒక ఏడాది ప్రాజెక్టును ఖాళీగా ఉంటే ఏమవుతుంది? నీళ్లు అందుబాటులో ఉన్నప్పుడే లిఫ్ట్ చేస్తామని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా లోకేశ్ ను ఓ మీడియా ప్రతినిధి బనకచర్లకు అనుమతులు ఉన్నాయా? అని ప్రశ్నించారు. అందుకు లోకేశ్ స్పందిస్తూ, రెగ్యులేటరీ కమిటీ అనుమతి లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టును ఎలా నిర్మించారని ప్రశ్నించారు. కొందరు రాజకీయ స్వార్థం కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి తెలుగువారి మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో పెట్టుబడులను తాము ఎప్పుడైనా అడ్డుకున్నామా అని ప్రశ్నించారు.

తెలుగువారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారు నెం.1గా ఉండాలన్నదే తమ లక్ష్యమని లోకేశ్ పునరుద్ఘాటించారు. తెలుగువారి సంక్షేమం కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని గుర్తు చేశారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని హితవు పలికారు.

బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ భూభాగంపైనే ప్రతిపాదించబడిందని, 'అక్కడొక రూల్, ఇక్కడొక రూలా? తెలంగాణకు ఒక నీతి... ఆంధ్రకు మరో నీతా?' అని లోకేశ్ ప్రశ్నించారు. తామేమీ కాళేశ్వరం ప్రాజెక్టుకు చిల్లు పెట్టి తెలంగాణ నీళ్లను తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై పూర్తిస్థాయి చర్చ జరగాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు.

నదుల అనుసంధానం అత్యవసరమని లోకేశ్ ఉద్ఘాటించారు. గోదావరి దేవుడిచ్చిన వరమని, కృష్ణా వరద నీరు తరలించి 80 శాతం రిజర్వాయర్లను నింపామని తెలిపారు. లైనింగ్ చేసి రాయలసీమకు నీళ్లు తీసుకెళ్లడం తమ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.

లిక్కర్ కుంభకోణంపై వస్తున్న ఆరోపణలకు సంబంధించి, ఏ పెట్టెలో ఎంత డబ్బు చేరుతుందో జగన్‌కే బాగా తెలుసని మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ శివార్లలోని ఓ ఫాంహౌస్ లో పెద్దఎత్తున డబ్బు పట్టుబడటంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు స్పందిస్తూ, ఈ కుంభకోణంలో ఎంత మొత్తం చేతులు మారిందో తెలుసుకోవాలంటే జగన్‌ను అడగాలని లోకేశ్ ఎద్దేవా చేశారు.

లోకేశ్ మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడైనా లిక్కర్ కంపెనీ రూ. 400 కోట్ల బంగారం కొంటుందా? లిక్కర్ బంగారంతో తయారు చేస్తారా?" అని ప్రశ్నించారు. అవినీతి సొమ్ముతో అద్భుతమైన పెట్టుబడులు పెట్టవచ్చని వీరు నిరూపించారని, ఇది రాజకీయాల్లో నేరమయతత్వానికి గొప్ప ఉదాహరణ అని విమర్శించారు. అదాన్ డిస్టిలరీ నుంచి పిఎల్ఆర్ కంపెనీకి డబ్బు బదిలీ అయిందని, అక్కడి నుంచి జగన్‌కు చేరిందని లోకేశ్ స్పష్టం చేశారు. పీఎల్ఆర్ సంస్థ అవినీతి కంపెనీ అని, లిక్కర్ కంపెనీ నుంచి పీఎల్ఆర్ కు ఎందుకు డబ్బు వెళ్లిందో సూటిగా ప్రశ్నిస్తున్నానని లోకేశ్ డిమాండ్ చేశారు. తమ అకౌంట్ కు డబ్బు వచ్చిన మాట నిజం కాదని పెద్దిరెడ్డి చెప్పగలరా అని ఆయన సవాల్ విసిరారు. గత ప్రభుత్వ హయాంలో అమాయకుల ప్రాణాలను బలిగొన్న కల్తీ మద్యంపై కూటమి పోరాడిందని, ఇప్పుడు పారదర్శకమైన పాలసీని తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయన్న జగన్ వ్యాఖ్యలను లోకేశ్ తీవ్రంగా ఖండించారు. "అటువంటి పరిస్థితులే ఉంటే జగన్ బయట తిరిగే వారా? స్వేచ్ఛగా హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు, ఆయనకు పూర్తిస్థాయిలో భద్రత కల్పిస్తున్నాం" అని లోకేశ్ పేర్కొన్నారు. నెల్లూరులో జగన్ పర్యటించే ప్రాంతంలో జరుగుతున్న నిర్మాణ పనుల వల్ల మట్టి తొలగించబడిందని, దాన్ని తమపై రుద్దవద్దని ఆయన స్పష్టం చేశారు. అనంతపురం పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ అద్దాన్ని పగలగొట్టడం వల్ల రూ. 16 లక్షల నష్టం వచ్చిందని అద్దెకు ఇచ్చిన సంస్థ వాపోయిందని లోకేశ్ గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి బయటకు వెళితే 3,000 మంది పోలీసులను వినియోగిస్తున్నామని, ముఖ్యమంత్రికి కూడా అంత భద్రత ఉండదని లోకేశ్ వివరించారు. ఈరోజు నెల్లూరు పర్యటనలో కూడా వైసీపీ కార్యకర్తలు పోలీసులను కొట్టారని, పోలీసులు లేకుండా చేస్తే జగన్ ఎక్కడికైనా వెళ్లగలరా అని ఆయన ప్రశ్నించారు.

తమ ప్రభుత్వం జగన్ మాదిరిగా సొంత కార్యకర్తలను చంపలేదని లోకేశ్ అన్నారు. తల్లిపైన కేసు గెలిచాక సంబరాలు చేసుకున్న ఏకైక కొడుకు జగన్ మాత్రమే అని, తల్లి, చెల్లిపైనా ఎవరైనా కేసు పెడతారా అని లోకేశ్ మండిపడ్డారు. 2021లో వారికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను లాగేసుకున్న నాయకుడు జగన్ అని, తల్లికి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తారని లోకేశ్ దుయ్యబట్టారు.

రాజ్యాంగం అందరికీ తిరిగే స్వేచ్ఛను ఇచ్చిందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని తాము అమలుచేస్తున్నామని లోకేశ్ పునరుద్ఘాటించారు. జగన్ పర్యటనకు వెళ్లినపుడు పోలీసులు జనాలను క్రమబద్ధీకరిస్తున్నారని, ఆయనపై జనం పడితే మళ్లీ తమకు భద్రత ఇవ్వలేదని చెబుతారని అన్నారు. మందు, డబ్బు ఇచ్చి జనాలను వారి కార్యక్రమాలకు తోలుతున్నారని ఆయన ఆరోపించారు. గతంలో సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జగన్ కారు కిందపడి ఒక వ్యక్తి చనిపోయారని, ఒకరు గుండెపోటుతో మరణించారని, అంబులెన్స్‌లో చిక్కుకొని మరొకరు చనిపోయారని లోకేశ్ గుర్తు చేశారు. అటువంటివి జరగకుండా క్రమబద్ధీకరిస్తే తప్పు ప్రభుత్వానిది అంటారని ఆయన విమర్శించారు. జగన్ లా తాము గేట్లకు తాళ్లు కట్టడం లేదని, చంద్రబాబు ఇంటి చుట్టూ 144వ సెక్షన్ అమలు చేసినట్టుగా తాము చేయడం లేదని లోకేశ్ స్పష్టం చేశారు.

# తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం

**26 వేల నగదు కొన్ని విలువైన వస్తువులు పోయినట్టు సమాచారం..**



**చెన్నారావుపేట/జూలై31(జర్నలిస్ట్ వార్త):** చెన్నారావుపేట మండల కేంద్రంలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఎస్.ఐ రాజేష్ రెడ్డి గురువారం తెలిపారు. ఈమేరకు వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన తాళ్ల పెల్లి నర్సయ్య తన ఇంటికి తాళం వేసి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స కోసం వెళ్లాడన్నారు. గురువారం ఉదయం ఇంటి పక్కన వాళ్లు వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి.. బీరువా తెరిచి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్. ఐ. రాజేష్ రెడ్డి క్లూస్ టీం సహాయంతో అక్కడకు చేరుకుని వేలిముద్రలు సేకరించారు. ఇంట్లో ఉన్న రూ. 26వేలు నగదు మరికొన్ని వస్తువులు పోయినట్లు బాధితుడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నాం అన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ




**రాయపర్తి/జులై31(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని మైలారం చెందిన సంధి దేవేందర్ రెడ్డి కి మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అర్హులైన పేదవారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఐరెడ్డి ఎల్లారెడ్డి, లేతకుల రత్నాకర్ రెడ్డి, ఉల్లెంగుల నర్సయ్య, తుమ్మ భూపాల్ రెడ్డి, ఉల్లెంగుల యాదగిరి, చిర్ర మల్లయ్య, పగిడిపల్లి భీమారెడ్డి, గౌతంరెడ్డి, చిర్ర సామేలు, చిర్ర వేణు, బుచ్చిరెడ్డి, యాకూబ్ రెడ్డి, చిర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# సమస్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్**











**ములుగు/జూలై31(జర్నలిస్ట్ వార్త):** సమస్యలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సోషల్ వెల్ఫేర్ బాలుర వసతి గృహం మారిందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ అన్నారు. గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు జగటి రవితేజ అధ్యక్షణ జరిగింది ఈ సమావేశం కి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర కిరణ్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో మల్లంపల్లి మండల కేంద్రంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలురగురుకుల పాఠశాల నీ వెంటనే ఏటూరు నాగారం స్కిల్ డెవలప్ మెంట్ భవనంలో కి షిఫ్ట్ చేయాలి అన్నారు ఇప్పటికే గత రెండు నెలల నుండి విద్యార్థులు ఇబ్బందులు పడుతూ విద్యార్థులు విద్యను కొనసాగిస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు మరుగు దొడ్లు లేక టాయిలెట్స్ లేక విద్యార్థులు నరక యాతనతో విద్యను కొనసాగిస్తున్నారు అన్నారు కిటుకులు లేక సకాలం లో కురిసే వర్షాలకు క్లాసు రూంలోకి వర్షం నీరు వస్తుంది అన్నారు క్లాస్ రామ్ పడుకోవటం భోజనం చేయటం కూడా ఒక్క రూమ్ లోనే చేయటం వల్లన విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అద్దె భవనం లో నడుస్తున్న గురుకులాలకి స్వంత భవనాలు నిర్మించండి అంటే ఒక్క భవనం కి



కూడా శంకుస్థాపన చేయలేదు అన్నారు. ఇంటర్ నేషనల్ పాఠశాలలు నిర్మిస్తాం అని గొప్పలు చెప్తుంటారు అని వారు ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే అద్దె భవనం లో నడుస్తున్న గురుకులాలకి స్వంత భవనాలు నిర్మించలి అని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యములో సమరశీల పోరాటాలు నిర్ణయిస్తున్నాము హెచ్చరించారుఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలు, నాయకులు భరత్, విజయ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# జోరుగా అక్రమ ఇసుక రవాణా

**- రాత్రి,పగలు తేడాలేకుండా అక్రమ దందా.- పట్టించుకోని అధికారులు.**

**రాయపర్తి/జులై31(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కులకు ఇసుక దందా కాసుల పంట కురిపిస్తుంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని కొత్తపల్లి, ల్యాబర్తి గ్రామాల నుండి ట్రాక్టర్లతో రాత్రి, పగలు తేడా లేకుండా అక్రమార్కులు ఇసుక రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆకీరు వాగు సమీపంలోని పట్టా భూముల్లో జెసిబిలతో మట్టిని తోడి ఫిల్టర్ల సహాయంతో ఇసుక గా మార్చి అక్రమ ఇసుక రవాణా కు తెరలేపారు. మండలం మీదుగా తొర్రూరు, పెద్దవంగర మండలాలకు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



# సమస్యల వలయాల్లో గ్రామపంచాయతీలు

**గ్రామాలలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**



**చెన్నారావుపేట/జులై31(జర్నలిస్ట్ వార్త):** గ్రామాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చెన్నారావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో గ్రామపంచాయతీలు ఉన్నాయని, ఈ సమస్యలకు ప్రధాన కారణం గ్రామపంచాయతీ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్లకు సమన్వయం లేకపోవడం మే కారణం అని ఆయన అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి దోమల నివారణకు ఏ ఒక్క గ్రామంలో దోమల మందు, బీచిపౌడర్ చల్లించలేదని ఆయన అన్నారు, గ్రామాలలో దోమలు విపరీతంగా పెరిగిపోయి డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు, గ్రామంలోని వీధి రోడ్లకు మొరం పోయించాలని సూచించారు, తక్షణమే స్థానిక సమస్యలు పరిష్కరించుకుంటే ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికాక తప్పదని వారు హెచ్చరించారు.

# పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**మంత్రివ పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**8 నుంచి ఇంటర్ వరకు చదివే ఆడపిల్లలకు సైకిల్స్ పంపిణీ**

**5 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన**

**470 కోట్లతో పాలేరు నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి చర్యలు**





**ఖమ్మంబ్యూరో/జూలై31(జర్నలిస్ట్ వార్త):** కూసుమంచి జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పొంగులేటి అందజేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు, కష్టాలు ఉన్నా పిల్లలను మణిరత్నాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి గురువారం కూసుమంచిలో పర్యటించి 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, జిల్లా పరిషత్ హైస్కూల్ లో పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిళ్ల పంపిణీ, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం కూసుమంచి మండలంలో 5 కోట్ల 50 లక్షలతో జూనియర్ కళాశాల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమే కాకుండా, డిసెంబర్ చివరి వరకు పనులు పూర్తి చేసి జూనియర్ కళాశాలను ఈ సంవత్సరంలోనే ప్రారంభిస్తామని అన్నారు.

పాలేరు నియోజకవర్గంలో 8 నుంచి 10వ తరగతి చదివే ఆడ పిల్లలకు గత సంవత్సరం సైకిళ్ళను పంపిణీ చేశామని అన్నారు. ప్రస్తుతం 8వ తరగతి వచ్చిన విద్యార్థినులకు సైకిళ్ళు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం 8 నుంచి ఇంటర్ వరకు చదివే బాలికలకు సైకిల్స్ అందిస్తానని అన్నారు. విద్యారంగంలో కాస్త వెనుకబడి ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని విద్య పట్ల అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో 470 కోట్ల రూపాయలను విద్యా రంగంలో పాలేరు నియోజకవర్గానికి మంజూరు చేశామని అన్నారు. 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, 208 కోట్లతో జే.ఎన్.టి.యూ. ఇంజనీరింగ్ కాలేజీ, 46 కోట్లతో ఐటిఐ కళాశాల, 5.5 కోట్ల జూనియర్ కళాశాల, తిరుమలాయపాలెం హాస్టల్ 2 కోట్ల 70 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.

గురుకులాల్లో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను పెంచామని అన్నారు. హైదరాబాద్ సమీపంలో అభివృద్ధి చేస్తున్న ఫోర్త్ సీటీ లో పిల్లలకు నైపుణ్యం నేర్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ నిర్మిస్తున్నామని అన్నారు.

ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్న పేద పిల్లలను మణి రత్నాలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. పిల్లలకు ప్రభుత్వం సంపూర్ణ సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. పాఠశాలలో 3 కంప్యూటర్ ట్రైనింగ్ ట్యూటర్ లను నియమించేందుకు 3 లక్షల నిధులు మంత్రి మంజూరు చేశారు. పాఠశాల కాంపౌండ్ వాల్ తో పాటు పాఠశాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యా, వైద్య రంగాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు మంజూరు చేస్తుందని, ఇందులో భాగంగా జూనియర్ కళాశాలను 5 నెలల కాలంలో పూర్తి చేయాలని మంత్రివర్యులు ఆదేశించారని, డిసెంబర్ చివరి నాటికి పాఠశాల ఎదురుగా జూనియర్ కళాశాలను సిద్ధం చేస్తామని అన్నారు.

ప్రస్తుత స్కూల్ లో 177 మంది విద్యార్థులు 10వ తరగతి చదువుతున్నారని, ఇక్కడ జూనియర్ కళాశాల రావడం చాలా సంతోషకరమని అన్నారు. పాఠశాలకు రెగ్యులర్ గా వచ్చేందుకు ఆడపిల్లలకు దోహదపడేలా మంత్రివర్యులు ట్రస్ట్ ద్వారా సైకిళ్ళు పంపిణీ చేస్తున్నారని అన్నారు.

చదువు మించిన ఆస్తి మరొకటి లేదని, చదువు ఉంటే జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. పీఎం శ్రీ క్రింద ఈ పాఠశాలను ఎంపిక చేసి ల్యాబ్, ఏఐ టూల్స్ ద్వారా విద్యా బోధన వంటి అనేక సౌకర్యాలను కల్పించామని, పిల్లలు ఈ సదుపాయాలను వినియోగించుకుంటూ బాగా చదువు కోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం కూసుమంచి మండలానికి చెందిన 75 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు సైకిళ్లను అందజేసి మంత్రి, జిల్లా కలెక్టర్ స్కూల్ ఆవరణలో సైకిల్ నడిపి పిల్లల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**రాయపర్తి/జులై31(జర్నలిస్ట్ వార్త):** అన్ని వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి గురువారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తుందనీ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సకాలంలో ఇండ్లను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చ రమేష్,మచ్చ నిల్లయ్య,ఆకుల సురేందర్ రావు,మాచర్ల ప్రభాకర్,ఎండీ మహమూద్,మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్రోజ్ ఖాన్,గుగులోత్ విజయ్ నాయక్,ఎండీ నయీమ్,ఎండీ ఉస్మాన్,కాంచనపల్లి వనజ రాణి,కుంట సాయిలు,ఎండీ రఫీ,గుగులోత్ యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై బిజెపి కార్యకర్తల పోరాటం

**తక్షణమే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న మున్సిపాలిటీ కమిషనర్**



**నర్సంపేట/జూలై31(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేట పట్టణంలోని 21 వార్డ్ చింతల నరేందర్ ఇంటి దగ్గర గత పాలకులు చేసిన నిర్లక్ష్యం తో కొంత కాలం క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ తీసి వదిలేస్తే, డ్రైనేజీ వయ్యవస్థ పూర్తిగా అస్తవస్తాంగా మారి నిత్యం విద్యార్థులు తిరిగే రోడ్డు ని చాలా ప్రమాదం గా మార్చారు.దీనిని బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్. మున్సిపాలిటీ కమీషనర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది కమీషనర్ వెంటనె స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్య ఉన్న ప్రాంతాన్ని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తో సందర్శించి, సంబంధిత అధికారులను వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించారు.

## గుండ్ల రాకేష్ కి నివాళులర్పించిన తల్లాడ మండల టిసిసి అధ్యక్షుడు బ్రదర్ ఇజ్రాయిల్



**తల్లాడ/జూలై31(జర్నలిస్ట్ వార్త):**తల్లాడ మండల గుండ్ల వెంకటేశ్వర్లు మాజీ ఉప సర్పంచ్) చిన్న కుమారుడు గుండ్ల రాకేష్ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన విషయం విధితమే. గురువారం తల్లాడ లోని వారి స్వగృహం నందు రాకేష్ దశదిన కర్మకి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులందరికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మల్లికార్జున సన్నిధిలో

**పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్, ఐపీఎస్**



**ఐనవోలు/జులై31(జర్నలిస్ట్ వార్త):**
పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్ట్, ఐపీస్ గురువారం మల్లికార్జున స్వామి దర్శించుకొన్నారు. వారిని దేవాలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. . ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు పాతర్లపాటి నరేష్ ,నందనం మధు, ఉప్పుల శ్రీనివాస్,దేవేందర్ పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక సీఐ ఎస్ఐ పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు

# ఎగ్జిబిషన్ వెలుగు...

## విద్యార్థుల భవిష్యత్తు చీకట్లోనా..? ఆలోచన చేయండి







**సత్తుపల్లి/జూలై31(జర్నలిస్ట్ వార్త):**

సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో త్వరలో ప్రారంభం కానున్న ఎగ్జిబిషన్‌పై స్థానిక విద్యార్థుల్లో, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. విద్యాసంస్థల మధ్యలో నెలకొల్పబోతున్న ఈ వినోద వేదిక, చదువులపై అడ్డంకిగా మారుతుందనే గళాలు ఎగసిపడుతున్నాయి.

### ఎగ్జిబిషన్ మధ్యలో చదువు ఎలా సాగుతుంది..?

వెనుకవైపు విద్యార్థినుల వసతి గృహం... పక్కనే మహిళా కళాశాల... ముందు డిగ్రీ కళాశాల ం ఈ భౌగోళిక నిర్మాణంలో మైదానం ఏకైక శాంతమైన ప్రదేశం. కానీ ఇప్పుడు అదే స్థలంలో షాపులు, లౌడ్‌స్పీకర్లు, ట్రాఫిక్‌తో కళాశాల వాతావరణం పూర్తిగా మారిపోయే ప్రమాదం కనిపిస్తోంది.
తీవ్రంగా శ్రద్ధ కేంద్రీకరించాల్సిన పరీక్షల సమయంలో విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలి? చదువునే శ్వాసగా భావించే విద్యార్థుల మనసును ఎవరు అర్థం చేసుకుంటారు?

### ప్రజలు ప్రశ్నిస్తున్నారు -చదువే లక్ష్యమా? లేక వాణిజ్యమే కీలమా?

ఎడమవైపు వాణిజ్యపు హడావుడి%ౌ% కుడివైపు మౌనంగా పుస్తకాలు పట్టుకుని చదువుకునే విద్యార్థులు. ఎవరు ముఖ్యమైన వారు?
ప్రజలు ఇదే ప్రశ్నిస్తున్నారు ం చదువుల్ని వదిలిపెట్టి వినోదాన్ని మధ్యలో పెట్టే యాజమాన్య ధోరణి ఎంతవరకు న్యాయమైనది?

### విద్యా ప్రాంగణంలో వ్యాపార ప్రేమ..!?

ఈ ఎగ్జిబిషన్ అనుమతులకు ఎవరి ప్రోత్సాహం ప్రోత్సాహం ఉందన్న మాటలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజలు గళమెత్తుతున్నారు ం "మన పిల్లల చదువులు తక్కువ.. వినోదం ఎక్కువ" అనే పథకం నడవకూడదని.ఒకవేళ నాయకులు బహిరంగంగా ముందుకొచ్చి, "ఈ కార్యక్రమం విద్యార్థులకు ఇబ్బంది కలిగించదని" హామీ ఇవ్వగలరా? చదువుకే మద్దతు ఇస్తే, ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉంది.

### తల్లిదండ్రుల భయం - భద్రతా హామీ ఎక్కడ..?

విద్యార్థినుల వసతి గృహానికి అతి దగ్గరలో ఎగ్జిబిషన్ అంటే ం రాత్రివేళల్లో యువతీయువకుల సందడి, పార్కింగ్ భారం, గందరగోళం ఎలా ఉంటుందో తల్లిదండ్రులు ఊహించగలుగుతున్నారు. వారి భయాన్ని ఎవరు నివృత్తి చేస్తారు? విద్యార్థులకు ఏకాగ్రత చెల్లుబాటు కావాలి. వసతి గృహంలో ఉండే అమ్మాయిలకు భద్రత గ్యారంటీ కావాలి. వాకర్స్‌కు, క్రీడాకారులకు ప్రాంగణం తిరిగి ఇవ్వాలి. ఇదే ప్రజల మాట, ఇదే తల్లిదండ్రుల గళం.వినోదానికి ఎగ్జిబిషన్ కావచ్చు... కానీ చదువుకు ప్రశాంతత అవసరం. రెండు పరస్పర విఘాతం కలిగించకుండా, సమతుల్యంగా నడవాలంటే ం అధికారులు, నాయకులు, సంస్థలు %-% ముగ్గురూ ఆలోచించాల్సిన సమయం ఇది.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు సన్మానం







**-జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్**

**భూపాలపల్లి /జూలై31(జర్నలిస్ట్ వార్త):**పోలీసు శాఖలో 35 ఏళ్ల పాటు సమర్థవంతంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న రేగొండ ఏఎస్ఐ మల్యాల ప్రభాకర్, ఘనపురం ఏఎస్ఐ బైరీ అబ్బయ్యలను, ఆ ప్రాంతంలో వారికి శ్రావణమాస జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ పూలమాలలు, శాలువాలతో సన్మానించి, వారికి జ్ఞాపికను అందజేసారు.
ఈ సందర్భంగా సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయమని, అంకిత భావంతో ఇరువురు పోలీసు అధికారులు ప్రజలకు విశిష్ట సేవలందించారని ఎస్పీ గారు కొనియాడారు. పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతిఒక్కరూ పదవీ విరమణ పొందుతారని, వారి భావిజీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అడిషనల్ ఎస్పీ ఏ. నరేష్ కుమార్, రిజర్వు ఇన్స్పెక్టర్లు రత్నం, శ్రీకాంత్ జిల్లా పోలీసు అధికారుల సంఘం నేత, యాదిరెడ్డి, పదవి విరమణ పొందుతున్న ప్రభాకర్, అబ్బయ్య, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ అశోక్, ఏవో పరమాత్మల సేవలు మరువలేనివి

**డిఆర్డిఏ జిల్లా అధికారి కౌసల్య దేవి**





**వరంగల్ బ్యూరో/జులై31( జర్నలిస్ట్ వార్త):**
ఉద్యోగులు విధి నిర్వహణలో అందించిన సేవలు ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా ఉంటాయని వరంగల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కౌసల్య దేవి అన్నారు. గురువారం డిఆర్డిఏ సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన డిఆర్డిఏ ఏవో పరమాత్మ, సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గడ్డి అశోక్ లతోపాటు జిల్లా నుండి బదిలీపై వెళ్లిన నలుగురు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లను, 11 మంది ఏపీఎం లకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ కంసల్య



దేవి ముఖ్య అతిథిగా పాల్గొని, అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవితో కలిసి, పూలమాలలు శాలువులతో ఘనంగా సత్కరించి మెమోటోలను అందజేశారు. పదవి విరమణ పొందిన ఏవో పరమాత్మ, సిసి అశోక్ లు ఆయురారోగ్యాలతో కలిగి ఉండి, సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. వీరిరువురు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెర్ప్ ఏ పీ డి రేణుకాదేవి, డిఆర్డిఎ సూపర్డెంట్ భవాని, కార్యక్రమ నిర్వాహకులు రమేష్, గోలి కొమరయ్య కుమార్, రవి ధర్మేందర్ సుధాకర్ విజయ్, సన్మాన గ్రహీతలు డిపిఎంలు దయాకర్, అనిత, సరిత, నీలవేణి లతోపాటు డీపీఎంలు రేవతి, దాసు, అనిల్, వరలక్ష్మి, శంకర్, వివిధ మండలాల ఏపిఎంలు సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకునేలా కింగ్డమ్ మూవీ

విజయ్ దేవరకొండ సినిమా వస్తుందంటే యువతలో అమితాసక్తి నెలకొంటుంది. వరుస సినిమాలు చేస్తున్నా, బాక్సాఫీస్ వద్ద మేజిక్ క్రియేట్ చేయడంలో తడబడుతున్నారు. ఈ నేపథ్యంలో గౌతమ్ తిన్ననూరితో కలిసి ఆయన చేసిన తాజా చిత్రం 'కింగ్డమ్' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక కథలోకి వెళితే...సూరి (విజయ్ దేవరకొండ) ఓ కానిస్టేబుల్. చిన్న వయసులోనే కుటుంబానికి దూరమైన తన అన్న శివ (సత్యదేవ్) జాడ కోసం వెతుకుతుంటాడు. ఆ ప్రయత్నంలో ఉండగానే పోలీస్ అధికారులకీ సూరికి మధ్య గొడవ జరుగుతుంది. అది తన పై అధికారుల వరకూ వెళు తుంది. అందుకు సంబంధించి విచారణ జరుగుతున్నప్పుడు ఊహించని రీతిలో సూరికి ఓ మిషన్ బాధ్యతల్ని అప్పజెబుతారు. సూరి వెతుకుతున్న తన అన్న శివ ఆచూకీ శ్రీలంక సమీపంలోని దివి అనే ఓ ద్వీపంలో ఉందని, గూఢచారిగా అక్కడ పనిచేయాలని చెబుతారు. తన అన్న కోసం ఎంత దూరమైనా వెళ్లడానికి సిద్ధమైన సూరి... పై అధికారి చెప్పినట్టే శ్రీలంకలో అడుగు పెడతాడు. అత్యంత ప్రమాదకరమైన స్మగ్లింగ్ కార్టెల్ అదుపాజ్ఞల్లో ఉన్న దివిలోకి సూరి ఎలా అడుగు పెట్టాడు?ఇంతకీ శివ ఆ దివికి ఎందుకు వెళ్లాడు? ఆ ద్వీపంలో ఉన్న తెగకీ, శివకీ సంబంధం ఏమిటి? అక్కడి తెగ 70ఏళ్లుగా ఎవరి రాకకోసం ఎదురు చూస్తూ ఉంటుంది? తన అన్నతో కలిసి సూరి తిరిగొచ్చాడా?అన్నది చిత్ర కథ. అన్నదమ్ముల చుట్టూ తిరిగే గ్యాంగ్‌స్టర్ డ్రామా ఇది. తెలుగులో ఇలాంటి కథలు కొత్తేమీ కాదు కానీ, మిగతావాటితో పోలిస్తే దీనిలో అన్నదమ్ముల బంధం, ద్వీపంలో చిక్కుకుపోయిన ఓ తెగ నేపథ్యమే 'కింగ్డమ్'ను భిన్నంగా నిలుపుతుంది. గ్యాంగ్‌స్టర్ కథలకి డ్రామా కీలకం. ఆ విషయంలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరి




రచన బలమైన ప్రభావమే చూపిస్తుంది. డ్రామాతోపాటు కథా ప్రపంచంలో లీనం చేసే విజువల్స్, వాటికి మరింత బలాన్నిచ్చే సంగీతం, తెరపైన పాత్రలు తప్ప నటులే కనిపించని అభినయాలు... ఇలా అన్నీ ఉన్నా ఆ స్థాయిలో భావోద్వేగాలు బలంగా పండించలేకపోయారు. 1920ల నాటి నేపథ్యాన్ని తెరపై ఆవిష్కరిస్తూ కథని ఆసక్తికరంగా మొదలు పెట్టాడు దర్శకుడు. తొలి సన్నివేశంతోనే 'కింగ్డమ్' ప్రపంచంలో లీనమయ్యేలా చేశారు. ఆ తర్వాత కానిస్టేబుల్‌గా సూరి జీవితం, అన్న జాడ కోసం అతను చేసే ప్రయత్నాలు, ఆ తర్వాత మిషన్ బాధ్యతల్ని భుజాన వేసుకునే సన్నివేశాలతో సినిమా వేగంగానే పరుగులు పెడుతుంది. కథ శ్రీలంకకి మారాక జాఫ్నా జైలు నేపథ్యంతో పాటు, సూరి, శివ... తాము అన్నదమ్ములమనే విషయం ఇద్దరికీ ఎప్పుడు తెలుస్తుందనే అంశాలు ప్రేక్షకుల్లో ఆత్రుతని, ఆసక్తిని రేకెత్తిస్తాయి. అడుగడుగునా నాటకీయతతో సన్నివేశాల్ని మలిచినా, కథకు ప్రధానంగా అవసరమైన భావోద్వేగాల్ని ఆవిష్కరించలేకపోయారు. కథ నుంచి పక్కకు వెళ్లకుండా సన్నివేశాల్ని తీర్చిదిద్దడం సినిమాకు కలిసొచ్చింది. పతాక సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. 'కింగ్డమ్' ప్రపంచాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు, సాంకేతిక బృందం పడిన శ్రమతో తెరపై స్పష్టంగా కనిపిస్తుంది. విజయ్ దేవరకొండలో ఎంత మంచి నటు-డు ఉన్నాడో మరోసారి రుజువు చేసే చిత్రమిది. సూరి పాత్రలో ఒదిగిపోయాడు. తెరపైన ఎక్కడా విజయ్ కనిపించలేదు. ఆరంభ సన్నివేశాలతో కలుపుకొంటే, తెరపైన మూడు కోణాల్లో కనిపిస్తారు. ప్రతి కోణంపైనా తనదైన ముద్రవేశారు. ముఖ్యంగా స్పై పాత్ర కోసం ఆయన మారిపోయిన విధానం, శ్రీలంక నేపథ్యంలో సాగే ఆ సన్నివేశాలపై బలమైన ప్రభావం చూపించారు. శివ పాత్రలో సత్యదేవ్ నటన మరో ప్రధాన ఆకర్షణ. ఈ ఇద్దరి తర్వాత సినిమాలో కనిపించే మరో కీలకమైన పాత్ర... మురుగన్. ఆ పాత్రలో మలయాళ నటుడు వెంకటేశ్ చాలా బాగా నటించారు. స్మగ్లింగ్ కార్టెల్‌ని నడిపే యువ నాయకుడిగా కనిపిస్తాడు. కథానాయిక భాగ్యశ్రీ బోర్సే పాత్రకి పెద్దగా ప్రాధాన్యం లేదు. సాంకేతికంగా.. సినిమా ఉన్నతంగా ఉంది. విజువల్స్ పరంగా ప్రతి ఫ్రేమ్ ఆకట్టుకుంటుంది. అనిరుధ్ నేపథ్య సంగీతం సినిమాకి ప్రధానబలం. మేకింగ్ విషయంలో దర్శకుడి ప్రతిభ అడుగడుగునా కనిపిస్తుంది. మొత్తంగా విజయ్ అభిమానులకు పండగలాంటి సినిమా అని చెప్పవచ్చు.



## వార్-2 నుంచి ఊపిరి ఊయలగా

బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్, అలాగే మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ల కలయికలో.. దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన, భారీ పాన్ ఇండియా యాక్షన్ చిత్రమే 'వార్ 2'. ఒక క్రేజీ మల్టీస్టారర్‌గా వస్తున్న ఈ మూవి కోసం ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కి ఫైనల్ గా మ్యూజికల్ ట్రీ-ట్ వచ్చేసింది. వార్ 2 నుంచి 'ఊపిరి ఊయలగా' అనే లవ్ సాంగ్ విడుదలైంది. ప్రస్తుతం ఈ సాంగ్ అభిమానుల్లో, యూత్‌లో మంచి క్రేజ్ సంపాదిస్తోంది. హృతిక్ రోషన్ - కియారా అద్వానీ కెమిస్ట్రీక్రి ఇందులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాఫ్ట్‌గా, ఎమోషన్‌తో నిండిన ఈ ప్రేమ గీతం ఓ ఊహించని టోన్‌ని పరిచయం చేస్తోంది. ఈ పాటకు తెలుగు లిరిక్స్‌ని రాసిన చంద్రబోస్ భావోద్వేగాన్ని అద్భుతంగా పలికించారు. శశ్వత్ సింగ్, నిఖితా గాంధీ వినిపించిన గాత్రం పాటకు మరింత ప్లస్ అయ్యింది. ఇక హృతిక్ ÷-టసైలిష్ లుక్, కియారా స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఈ వీడియో సాంగ్ విజువల్స్, ముఖ్యంగా ఇద్దరి మధ్య కెమిస్ట్రీ కూడా అదిరిపోయింది. ఈ పాట విడుదలతో ÷ౌఆ 2 మూవీపై ఉన్న బజ్ మళ్లీ పీక్స్‌కి చేరింది.



## హైదరాబాద్‌కు మరో మల్టీప్లెక్స్

హైదరాబాద్ నగరంలో సినిమా లవర్స్ కు సినిమాలపై ప్రేమ ఏ స్థాయిలో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ప్రతి ఏరియాలో వినోదానికి కొత్త హంగులు అద్దుతూ, ప్రేక్షకులకు ఇంటర్నేషనల్ లెవెల్ అనుభూతి ఇచ్చే థియేటర్లు రెడీ అవుతూనే ఉన్నాయి. అలాంటి క్రమంలోనే ఇప్పుడు నాచారంలో ప్రారంభమైన యూకే సినీప్లెక్స్ అన్నింటికంటే ప్రత్యేకమైనదిగా నిలిచింది. సాధారణ మల్టీప్లెక్స్‌లకి భిన్నంగా, ఈ 4 స్క్రీన్ సినీప్లెక్స్ అనేది విశేషమైన లగ్జరీతో, కొత్తదనాన్ని అనుభూతి ఇచ్చేలా కనిపిస్తోంది. ప్రేక్షకులకు మరింత ప్రీమియం అనుభూతి కలిగించాలనే ఉద్దేశంతో, యూకే సినీప్లెక్స్ సినీప్లెక్స్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందించారు. సీట్లు, రీక్లైనర్లు, కంఫర్ట్ సోఫాలు, హై ఎండ్ ఆట్మాస్ సౌండ్ మరియు లేజర్ ప్రొజెక్షన్ స్క్రీన్లు ఇవన్నీ ప్రేక్షకుడిని బయట ప్రపంచాన్ని మర్చిపోయేలా చేస్తాయి. ఒక్క సినిమా అనుభూతికే కాదు, ఫుడ్ లోనూ కొత్త రుచి ఇక్కడ కనిపిస్తుంది. లైవ్ కౌంటర్లలో వేడి వేడి పిజ్జాలు, రుచికరమైన శాండ్విచ్‌లు, డెజర్ట్‌లు అన్నీ అందుబాటులో ఉన్నాయి. సినీప్లెక్స్‌లో మాత్రమే కాకుండా, బయట ఫాయెర్‌లోనూ చాలా కొత్తదనం కనపడుతుంది. అక్కడే ఫ్యామిలీ, ఫ్రెండ్స్‌తో కూల్ టైమ్ స్పెండ్ చేయొచ్చు. ఇదంతా మొదలు కావడానికి మద్దతుగా నిలిచినవారు ఇండస్ట్రీలోని ప్రముఖులు. యూకే సినీప్లెక్స్‌ను హైదరాబాద్ సినీ వర్గాల్లో క్రేజీ నిర్మాతలు దిల్ రాజు, సునీల్ నారంగ్, భరత్ నారంగ్ లాంటి వారు ప్రారంభించారు.

## మయసభ ట్రైలర్.. రైజ్ ఆఫ్ ది టైటిన్స్..!

టాలీవుడ్ టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ దేవా కట్ట నుంచి వస్తున్న లేటెస్ట్ సినిమా మయసభ. ఈ సినిమాను డైరెక్ట్ ఓటీటీ రిలీజ్ చేస్తున్నారు. సోనీ లివ్ లో ఈ సినిమా ఆగష్టు 7 నుంచి స్ట్రీమింగ్ చేయనున్నారు. స్నేహితులుగా ఉన్న ఇద్దరు లీడర్స్ మధ్య మొదలైన రాజకీయ ఆట ఎలా మారింది అన్నదే ఈ మయసభ కథ. ఆది పినిశెట్టి, చైతన్య రావు లీడ్ రోల్స్ లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. మయసభ గట్టిగా సౌండ్ చేసేలా.. ఆమధ్య వచ్చిన టీజర్ తోనే మయసభ ఇదేదో గట్టిగా సౌండ్ చేసేలా ఉందనిపించింది. ఇక ఆ అంచనాలను ఇంకాస్త పెంచుతూ మయసభ ట్రైలర్ వచ్చింది. ఈ ట్రైలర్ చూస్తే ఇంకాస్త డీటైల్స్ ఇచ్చాడు డైరెక్టర్ దేవా కట్ట. ఇద్దరు స్నేహితులు రాజకీయ శత్రువులుగా ఎలా మారారు అన్న కథతో ఈ మయసభ సినిమా వస్తుంది. తెలుగుతో పాటు తమిళ్, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఇది అందుబాటులోకి వస్తుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ కి మెగా మేనల్లుడు సాయి ధరమ్ తేజ్ వచ్చాడు. దేవా కట్టతో రిపబ్లిక్ షూటింగ్ టైం విషయాలను పంచుకున్నారు తేజ్. దేవా కట్ట వర్కింగ్ స్టైల్ గురించి శ్రీకాంత్ అయ్యంగార్ ఐతే టార్చర్ గురించి చెప్పాడు. మయసభ ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. ఈ




మూవీని ఓటీటీ రిలీజ్ ఎందుకు చేస్తున్నారో కానీ థియేట్రికల్ స్టఫ్ ఉన్న స్టోరీగా ఉంది. రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా.. ఆది పినిశెట్టి, చైతన్య రావు ఇద్దరికీ మంచి పవర్ ఫుల్ రోల్స్ పడ్డాయి. దేవా కట్ట్ స్టోరీ టెల్లింగ్ గురించి తెలిసిందే. ప్రస్థానం సినిమా ఇప్పటికీ ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుంది. ఆ డైరెక్టర్ నుంచి వస్తున్న సినిమా కాబట్టి అంచనాలు బాగున్నాయి. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల్లో ఇద్దరు రియల్ లీడర్స్ ని పోలి ఉన్నట్టుగా చెబుతున్నారు. ఐతే తప్పకుండా ఈ మూవీ సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని అర్ధమవుతుంది. దేవా కట్ట నుంచి ఆఫ్టర్ గ్యాప్ వస్తున్న సినిమా కాబట్టి ఈ మూవీపై మంచి బజ్ ఉంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ తో ఆయన చేసే సినిమాలు ప్రత్యేకంగా ఉంటాయి. సో మయసభ ఎలా ఉంటుందో చూడాలి.




## తనను తిట్టేవాళ్లపై అనసూయ బ్రహ్మాస్త్రం

అవును.. ట్రోలర్స్ పైకి యాంకర్ అనసూయ బ్రహ్మాస్త్రం విసిరారు. విమర్శకులపై ఇది ఎదురే లేని అస్త్రం. కోపం లేకుండా స్పష్టంగాఅంటూ సూటిగా గుండెల్లోకి దూసుకెళ్లే ఒక నోట్ రాసారు. ధైర్యంగా ఉంటే అది అగౌరవమా..? అభిరుచికి తగ్గ దుస్తులు ధరించడం తప్పు అవుతుందా? అని సూటిగా సుత్తి లేకుండా ప్రశ్నించారు. తన గురించి తన కట్టు, బొట్టు, దుస్తుల గురించి విమర్శించే వారిపై ఎలాంటి దూషణలకు దిగకుండా నింపాదిగా, పద్ధతిగా చెప్పాల్సినది చెప్పారు అనసూయ. తాజాగా ఇన్ స్టా మాధ్యమంగా అనసూయ రాసిన నోట్ బ్లాస్ట్ అయింది. తన దుస్తుల ఎంపిక విషయంలో, గ్లామర్ ఎలివేషన్ విషయంలో ప్రజలను తీర్పు చెప్పవద్దని కోరుతూ, తనను లక్ష్యంగా చేసుకునే బదులు తేడాలను ఎలా అంగీకరించాలో నేర్చుకోవాలని అనసూయ సూచించారు. %--%ఇటీవల మౌనంగా ఉంటున్నాను. కానీ దీనికి భిన్నంగా స్పష్టంగా, కోపం లేకుండా మాట్లాడాల్సి వస్తోంది%--% అని అన్నారు. సోషల్ మీడియా ఛానెల్‌లలో తిరుగుతున్న కొందరు మహిళా స్పీకర్లు తనను ప్రత్యేకంగా టార్గెట్ చేస్తున్నారని అన్నారు. వారెవరో నాకు తెలీకపోయినా నా వ్యక్తిగత విషయాలను స్వేచ్ఛగా మాట్లాడుతున్నారు. నేను ఒక స్త్రీని.. భార్యను.. ఇద్దరు పిల్లల తల్లిని. అయినా నేను నా వ్యక్తిగత అభిరుచికి తగ్గ దుస్తులనే ధరిస్తాను. గ్లామర్ - స్టైల్ -ఆత్మవిశ్వాసం ఎల్లపుడూ నా ఐడెంటిటీని ప్రతిబింబిస్తాయి. ఇది తల్లిగా ఉండటానికి సరిపడదని కొందరు నమ్ముతారు. అయినా ఇది నా ప్రశ్న... తల్లి కావడం అంటే మన నిజమైన స్వభావాన్ని వదులుకోవడమా? నా కుటుంబం - నా భర్త- పిల్లలు.. నేను ఎలా ఉన్నా ప్రేమిస్తారు. వారు నాపై తీర్పు చెప్పరు.. నాకు మద్దతు ఇస్తారు. ఇది చాలా ముఖ్యం. కొందరు ఈ స్థాయిలో బహిరంగంగా ఉండటానికి అలవాటు పడకపోవచ్చు.. అయినా ఎవరి ఎంపికను కూడా తప్పు పట్టవద్దు అని సూచించారు. తన కుమారులు తనను నమ్మకంగా, దయగా, గౌరవంగా, సిగ్గు పడాల్సిన అవసరం లేని మహిళగా చూస్తున్నారని అనసూయ పేర్కొన్నారు.

## మనమే కొట్టినాం :రష్మిక ట్వీట్

విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' విడుదలై, అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అభిమానులూ, ఇండస్ట్రీ వాళ్లు సోషల్ మీడియాలో హర్షధ్వానాలు చేస్తున్న వేళ, ఓ ఎమోషనల్ ట్వీట్ అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా నేషనల్ క్రాష్ రష్మిక మందన్న 'నీకూ, నిన్ను ప్రేమించే ప్రతి ఒక్కరికి ఇది ఎంత ముఖ్యమో నాకు తెలుసు విజయ్.. మనమే కొట్టినాం కింగ్‌డమ్. అని ట్వీట్ చేసింది. ఈ మాటల వెనుక ఉన్న భావం సూటిగా హృదయాలను తాకుతుంది. విజయ్ దేవరకొండ ఎంతగా కష్టపడ్డాడో, ఈ సినిమా మీద ఆయనకు ఎంత నమ్మకంతో ఉన్నారో - అన్ని ఈ టీ-÷-వట్ లో స్పష్టంగా కనపడుతున్నాయి. ముఖ్యంగా 'మనమే కొట్టినాం' అన్న మాటలో గర్వం, భావోద్వేగం రెండూ సమపాళ్లలో ఉన్నాయి. తాజాగా ఈ ట్వీట్ సోషల్ మీడియాలో బాగా వైరల్




అవుతుంది. ఇక కింగ్‌డమ్ చిత్రం ప్రస్తుతానికి పాజిటివ్ టాక్‌తో దూసుకెళ్తోంది. విజయ్ కొత్తగా ఎంచుకున్న కథ, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం, టె-క్నికల్ టీమ్ చూసినవాళ్లంతా సినిమా బ్లాక్ బస్టర్ అని చెబుతున్నారు. ఈ తరహా మద్దతు, ప్రేమ విజయ్ దేవరకొండకు మరో స్థాయిలో నిలిచేలా చేస్తోంది.